ప్రజాశక్తి

శనివారం 7 జూన్ 2025 | 5 | అనంతపురం

పాదయాత్రలో తలారి రంగయ్య, శైలజనాథ్, తదితరులు

ఆర్డీటీని పరిరక్షించుకుందాం

ప్రజాశక్తి - బ్రహ్మసముద్రం

ఆర్డీటీ (రూరల్ డవలప్‌మెంట్‌ట్రస్టు)ను పరిరక్షింకుందామని, ఆర్డీటీ పరిరక్షణ అందరి ధ్యేయమని వైసిపి కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త శైలజనాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు వారు శుక్రవారం మండల పరిధిలోని బొమ్మగానపల్లి, రాయలప్పదొడ్డి, కన్నేపల్లి, ముద్దులాపురం, పిల్లలపల్లి, గొంచిరెడ్డిపల్లి, సుగేపల్లిలో చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ మహా పాదయాత్రను మండల నాయకులతో కలిసి చేపట్టారు. గ్రామ గ్రామాన ఆర్డీటీ సేవలు పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లో పాదయాత్రకు అనూహ్యస్పందన లభించింది. అనంతరం శింగనమల సమన్వయకర్త శైలజనాథ్ మాట్లాడుతూ మహా పాదయాత్రకు పార్టీ తరపున రంగయ్య చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రంగయ్య కృషికు సంఘీభావం తెలిపాల్సిన కూటమి ప్రభుత్వం పాదయాత్రను అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం పోరాడాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. రంగయ్య చేస్తున్న పాదయాత్రకు పూర్తిగా సంఘీభావం తెలుపుతున్నానన్నారు. ఆర్డీటీని పరిరక్షించుకుంటే ఈ ప్రాంత ప్రజలు సుభిక్షంగా, సురక్షంగా ఉంటారన్నారు. అనంతరం రంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎ పునరుద్ధరించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ఎఫ్‌సిఆర్‌ఎను పునర్దించకపోతే 55 ఏళ్లుగా పేదలకు అందుతున్న అన్ని సేవలు, సౌకర్యాలు పూర్తిగా స్తంభించిపోతాయన్నారు. జిల్లాలో ఎక్కువ మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. ఆర్డీటీని పరిరక్షించేంతవరకు పోరాటాన్ని వదలమని అప్పటి వరకు పాదయాత్రను కొనసాగిస్తామని చెప్పారు. శుక్రవారం రాత్రి సూగేపల్లి గ్రామంలోనే వారు బస చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి తాలూకా నాయకులు ఉమామహేశ్వర్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, లాయర్ హనుమంత రెడ్డి, మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరప్ప, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి గోపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతలు 40.. వాటిని పూడ్చడానికి నిధులు రూ. 20 లక్షలు

అధికార పార్టీ నేతల కనుసన్నల్లో అధికార యంత్రాంగం ఏ విధంగా పనిచేస్తుందో చూడాలంటే హిందూపురం రూరల్ మండలం గోళాపురం పారిశ్రామిక వాడను సందర్శించాల్సిందే. ఇక్కడ సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు సంబంధించిన హెరిటేజ్ పరిశ్రమ ఉంది. ఈ పరిశ్రమకు వెళ్లే దారిలో గుంతలు ఉన్నాయని, పరిశ్రమ సందర్శనకు ముఖ్యమంత్రి బంధువర్గం వస్తే తమపై మండిపడతారని తెలిసి ఏపీఐఐసీ అధికారులు హుటాహుటిన రోడ్డుపై ఉన్న 40 గుంతలను పూడ్చడానికి చర్యలు తీసుకున్నారు. ఈ 40 గుంతలకు రూ. 20 లక్షలు ఖర్చు చేశారు. అయితే పక్షం రోజులకే చిన్న వర్షానికి పూడ్చిన గుంతల వద్ద కంకర తేలి అధికారుల అవినీతి బట్టబయలు అయింది.

ప్రజాశక్తి-హిందూపురం

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం రూరల్ మండలంలో ఉన్న పారిశ్రామిక వాడలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. పారిశ్రామిక వాడ ప్రారంభంలో సడ్లపల్లి, తూమకుంట, కొట్నూరు పారిశ్రామిక వాడలను ప్రారంభించారు. పరిశ్రమలు విరివిగా రావడంతో మరింత అభివృద్ధి చేయాలని గోళాపురం పారిశ్రామికవాడను ప్రారంభించారు. ఈ గోళాపురం పారిశ్రామికవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు సంబంధించిన హెరిటేజ్ పరిశ్రమ ఉంది. గత నెల 15వ తేదీన ముఖ్యమంత్రి భార్య భువనేశ్వరి పరిశ్రమ సందర్శన కోసం వస్తున్నట్లు ఏపీఐఐసీ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో వారు పారిశ్రామిక వాడను సందర్శించారు. గోళాపురం సర్కిల్ నుంచి హెరిటేజ్ పరిశ్రమకు వెళ్లె అంతర్గత రహదారిలో గుంతలు ఎక్కువ ఉన్నాయని గుర్తించారు. అమ్మగారు సందర్శనకు వచ్చేలోపు ఆ గుంతలను పూడ్చాలని అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ఏకంగా రూ. 20 లక్షల ఖర్చుతో అన్ని గుంతలను పూడ్చినట్లు సమాచారం. గుంతలు పూడ్చడానికి రూ. 20 లక్షలు ఖర్చా అని అనుమానం వచ్చి ఎన్ని గుంతలు పూడ్చారా అని క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే అధికారుల అవినీతి మరింత బయటకు వచ్చింది. మొత్తం 40 గుంతలు ఉంటే అందులో రెండు చోట్ల మాత్రమే పెద్ద గుంతలు ఉన్నాయి. మిగిలిన అన్ని గుంతలు చిన్న చిన్న గుంతలే. సుమారు రూ. 5 లక్షలు సైతం ఖర్చు కానీ పనులకు ఏపీఐఐసీ అధికారులు ఏకంగా రూ. 20 లక్షలు ఎందుకు ఖర్చు చేశారో అర్థం కావడం లేదు. అధికారుల తీరుపై పారిశ్రామిక వాడలోని పారిశ్రామికవేత్తలతో పాటు కార్మిక సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక వాడలో అన్ని రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంత పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి వేసిన గుంతలు 15 రోజుల్లోనే చిన్నపాటి వర్షానికి కంకర తేలాయి. దీన్ని బట్టి చూస్తే అధికారులు ఎంత మాత్రం నాణ్యత పాటించారో అర్థమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఎపిఐఐసి అధికారుల తీరుపై వారు తీవ్రంగా మండిపడుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన అధికార యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

'పురం' పారిశ్రామిక వాడలో గుంతల స్కాం

పారిశ్రామిక వాడలోని రోడ్డులోని గుంతలు పూడ్చి ప్యాచ్ వర్క్ చేసిన దృశ్యం

ఆదాయం ఉన్నా అభివృద్ధి శూన్యం ...

హిందూపురం రూరల్ మండలంలో ఏర్పాటుచేసిన పారిశ్రామిక వాడల్లో ఆదాయం బాగానే ఉంది. అయితే అభివృద్ధి చూడాలంటే కనుచూపుమేరా ఎక్కడ కనిపించడం లేదు. గతంలో పారిశ్రామిక వాడలకు సంబంధించిన పన్నుల వసూళ్లలో ఆయా పంచాయతీలకు అధికారం ఉండేది. అయితే ప్రభుత్వం నిబంధనలను మార్చి పారిశ్రామిక వాడల అభివృద్ధి కోసం ఐలా సంస్థను తీసుకురావడం జరిగింది. పన్నులను వసూలు చేయడంతో పాటు పరిశ్రమ స్థాపనల కోసం అనుమతులు ఇవ్వడం తదితర అధికారాలు ఐలా సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. ఈ సంస్థ అధికారులు పన్నులను వసూలు చేస్తున్నారే తప్ప పారిశ్రామిక వాడలో అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పరిశ్రమల పన్నుల వసూళ్ల అధికారం పంచాయతీలకు ఉన్నప్పుడు ఆ వచ్చే ఆదాయంతో ఆయా ప్రాంతాల అభివృద్ధి కోసం వినియోగించేవారు. అయితే పంచాయతీలు పారిశ్రామిక అవార్డులను పట్టించుకోకపోవడంతో ఎక్కడ చూసినా రోడ్లన్నీ గుంతల మయంగా మారిపోయాయి. ఇన్ని గుంతలు ఉన్నప్పటికీ కూడా కేవలం ముఖ్యమంత్రికి సంబంధించిన పరిశ్రమకు వెళ్లే పారిశ్రామిక వాడలోని అంతర్గత రహదారి మాత్రమే అధికారులకు కనిపించింది. వెంటనే గుంతలను పూడ్చారు. ఆ పని కూడా సక్రమంగా చేశారా అంటే అది కూడా నిర్లక్ష్యంగా చేయడంతో వేసిన పక్షం రోజులకే కంకర తేలింది. దీంతో ఏపీఐఐసీ, అధికారుల నిర్లక్ష్యంతో పారిశ్రామిక వాడల అభివృద్ధి ఆమడ దూరంలోనే నిలిచింది.

మైనర్‌పై అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి-గుంతకల్లు

నిరసన తెలుపుతున్న ఐద్వా మహిళలు

జిల్లాలోని పేరూరు పంచాయతీ ఏడుగుర్రాలపల్లి గ్రామంలో 9వ తరగతి చదివిన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.జ్యోతి, రంగమ్మ డిమాండ్ చేశారు. ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మహిళలు, మైనర్లపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. నియంత్రించాల్సిన ప్రభుత్వాలు, పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నాని ఆరోపించారు. దళిత మైనర్ బాలికపై ఆరు నెలల పాటు అత్యాచారానికి పాల్పడినా ప్రభుత్వం దృష్టికి పోలేదంటే పోలీస్ వ్యవస్థ ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు జయమ్మ, షాకీరా, సరస్వతి, ఆదిలక్ష్మి, చిన్నలక్ష్మి, ప్రభావతి, సాయి, రామలక్ష్మి, హుస్సేన్ బి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

హెచ్చెల్సీ పనులు వేగవంతం చేయండి

విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

హెచ్చెల్సీ పనులను పరిశీలిస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

హెచ్చెల్సీ పనులను వేగవంతం చేయాలని విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువ 116 కిలోమీటర్ వద్ద చేపట్టిన ఆధునీకరణ పనులను విప్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలవ ఆధునీకరణకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన పాపానపోలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆధునీకరణ పనులను ప్రారంభించామన్నారు. జలాశయంలో నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమై జూలై ఆఖరికల్లా పనులను పూర్తి చేసి ఆయకట్టుకు నీరు వదలడానికి సిద్ధం చేయాలని హెచ్చెల్సీ సిబ్బంది, గుత్తేదారులను ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యం వహించినా.. గుత్తేదారు నిర్లక్ష్యం చేసి అర్ధాంతరంగా ఆగితే సమస్య జఠిలమవుతుందన్నారు. కావున అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పనులను పూర్తి చేయించాలన్నారు. రాబోవు రోజుల్లో ఆధునీకరణ పనులతోపాటు నూతనంగా నిర్మిస్తున్న కల్వర్ట్‌లను సైతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునివేలు, ఎంపిడిఒ విజయభాస్కర్, ఎస్ఐ నబిరసూల్, టిడిపి కన్వీనర్ బలరామిరెడ్డి, తుంగభద్ర జలాశయం బోర్డు ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు మల్లికార్జున, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.

రైతుల కడగండ్లకు శాశ్వత పరిష్కారం

రాయదుర్గం : చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రూ.35కోట్లతో హెచ్చెల్సీ ప్రధాన కాలువ మరమ్మతులు చేపట్టిందని విప్ కాలువ శ్రీనివాసులు అన్నారు. డి.హీరేహాల్ మండలం నాగలాపురం వద్ద జరుగుతున్న హెచ్చెల్సీ ఆధునీకరణ పనులను విప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువకు సాగునీరు అందేలోపు పనులు పూర్తి చేసేలా సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 30శాతం పూర్తయ్యాయని, జూలై ఆఖరి నాటికి దాదాపు పూర్తి చేస్తామని, అప్పటికి మిగిలిన పనులు ఆగస్టు ఆఖరికి పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్‌సి ఇంజినీర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలకు తిలోదకాలు

నాశిరకం పరికరాలకు జెఎన్‌టియు క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్

చెత్త వాహనాల టెండర్లలో గోల్‌మాల్

సింగిల్ టెండర్ ఆమోదం

ప్రజాశక్తి - అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరపాలకసంస్థకు చెత్తవాహనాల సరఫరాకు నిర్వహించిన టెండర్లలో గోల్‌మాల్ జరిగిందన్న విమర్శలు వినపడుతున్నాయి. రూ. 34 లక్షల విలువ చేసే సామాగ్రి సరఫరాకై నిర్వహించిన టెండర్లలో సింగల్ టెండర్‌కు ఆమోదం తెలపడం ద్వారా ఇంజనీరింగ్ అధికారులు అడ్డగోలుగా వ్యవహరించారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి చెత్తవాహనాల సరఫరాకు నగరపాలక సంస్థ పిలిచిన టెండర్లకు ఇద్దరు దాఖలు చేశారు వీరిలో స్థానిక కాంట్రాక్టర్ దుర్గప్ప కడపకు చెందిన ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ పేరిట టెండర్ వేశారు మరో టెండర్ వైజాగ్ కు చెందిన క్యాటరింగ్ వారు టెండర్ దాఖలు చేశారు. అయితే వైజాగ్‌కు చెందిన వారు సరైన పత్రాలు లేని కారణంగా అనర్హతకు గురయ్యారు. అయితే టెండర్ నిబంధనలు ప్రకారం సింగల్ టెండర్ ఆమోదయోగ్యం కాదని ఇంజనీరింగ్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ విషయంలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి సింగల్ టెండర్‌ను ఆమోదింప చేయటం ద్వారా అక్రమాలకు తెర తీసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. టెండర్ నిబంధనల ప్రకారం టెండర్లు చేసిన వారిలో పోటీదారులు ఇద్దరైనా అర్హత కలిగి ఉండాలి.ఈ పోటీ వాతావరణం వల్ల నాణ్యమైన సామగ్రిని సప్లై చేసేందుకు వీలు కలుగుతుందని నిబంధనలు పేర్కొంటున్నాయి. అయితే అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజారోగ్యం పరిసరాల పరిశుభ్రత తదితర కారణాలతోపాటు పారిశుధ్య కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా నాణ్యమైన వీల్ బార్స్ పుష్ కార్ట్స్ సరఫరా చేస్తే పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించేందుకు వీలవుతుంది అయితే ఈ టెండర్ దక్కించుకున్న వారు యంత్ర సామాగ్రితో పాటు వీల్ బార్స్ పుష్ కార్ట్స్(పారిశుధ్య పనులకు ఉపయోగించే వాహనాలు) తయారీలో తగిన అనుభవం కలిగి ఉండాలని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా కడపకు చెందిన ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ తరపున టెండర్ దాఖలు చేసిన స్థానిక కాంట్రాక్టర్ ఎంఒయు ప్రకారం ఎవరెస్టు ఇండస్ట్రీస్ తయారుచేసిన వీల్ బార్స్ పుష్ కార్ట్స్ కొనుగోలు చేయలేదని సమాచారం. వాటి కన్నా తక్కువ రేటుకు బెంగళూరులో ఈ పరికరాలు లభిస్తుండటంతో స్థానిక కాంట్రాక్టర్ ఎంఒయుకు విరుద్ధంగా వ్యవహరించినట్లు బెంగుళూరు నుంచి వాటిని కొనుగోలు చేసి సరఫరా చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఎంఒయుకు విరుద్ధంగా వ్యవహరించిన అంశంపై దీనితో కడపకు చెందిన కాంట్రాక్టర్‌కు వ్యతిరేకంగా ఎవరెస్టు ఇండస్ట్రీస్ కోర్టుకు వెళుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు వారు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులకు లేఖ పంపినట్లు సమాచారం. ఇవన్నీ ఒక ఎత్తు అయితే స్థానిక కాంట్రాక్టర్ దుర్గప్ప సరఫరా చేసిన నాసిరకమైన వీర్ బార్స్ పుష్ కార్ట్స్‌పై జేఎన్టీ యూకు చెందిన క్వాలిటీ కంట్రోల్ అథారిటీ పారిశుధ్య సామాగ్రి నాణ్యత బాగుందని సర్టిఫికేషన్ చేయటం విశేషం. జేఎన్టీయూ క్వాలిటీ కంట్రోల్ అథారిటీ సర్టిఫై చేసిన వీల్ బార్స్ పుష్ కార్ట్స్ వినియోగించిన రెండు రోజులకే భాగాలుగా విడిపోవడం , వీల్ బార్స్ , పుష్ కార్ట్స్ అడ్డ పట్టీలుగా ఉన్న చాసీలు విరిగిపోవటం చూస్తుంటే వాస్తవంగా క్వాలిటీ టెస్టు జరిగిందా లేక కాసులు కక్కుర్తితో వారు సర్టిఫైడ్ చేశారా, బోగస్ పత్రాలు జతపరిచారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జేఎన్టీయూ క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికేషన్ వ్యవహారం అనుమానాస్పదంగా తయారు కావడం ఒక ఎత్తు అయితే సింగల్ టెండర్ ఆమోదం మొదలుకొని టెండర్ ప్రక్రియలో అడుగడుగునా అక్రమాలకు తెర లేపినట్లు ఆరోపణలున్నాయి. వీల్ బార్స్ పుష్ కార్ట్స్ వినియోగించిన రెండు రోజులకే బాగ భాగాలుగా విడిపోవడంతో ఉన్నత అధికారులు ఆరా తీయగా వెల్డింగులు ఊడిపోయాయని సంబంధిత అధికారి వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయంపై నగరపాలక అధికారులు వీల్ బార్స్ పుష్ కార్ట్స్ టెండర్ స్పెసిఫికేషన్స్ ప్రకారం ఐరన్ రాడ్స్ గేజ్ షీట్స్ వాడకంతో పాటు కార్మికులు బండిని తోసేందుకు వీలుగా నిబంధనల ప్రకారం తగినంత ఎత్తుగా ఉన్నాయా లేదా అని పరిశీలించడంతోపాటు నాసిరకమైన సామాగ్రి సరఫరా చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాల్సుంది. అలాగే టెండర్ స్పెసిఫికేషన్స్కు విరుద్ధంగా సామగ్రి ఉంటే బిల్లులలో కోత విధించవచ్చని టెండర్ స్పెసిఫికేషన్లను పాటించనట్లయితే సదరు సామగ్రిని తిరస్కరించవచ్చని ఇంజనీరింగ్ నిపుణులు పేర్కొంటున్నారు ఇదిలా ఉండగా పారిశుధ్య సామాగ్రి టెండర్ లో సింగల్ టెండర్ లెస్ రేట్లు వేసినందున ఆమోదించవచ్చునని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఈ టెండర్ ప్రక్రియలో ఎంఒయుకు విరుద్ధంగా కాంట్రాక్టర్ వ్యవహరించినందున కడపకు చెందిన ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ కోర్టు లో కేసు దాఖలు చేయడానికి సమాయత్తం అవుతున్నట్లు ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం ఈ వ్యవహారంలో టెండర్ నిబంధనలకు తూట్లు పొడిచిన ప్రబుద్ధులతో మిలాఖత్ అయి మరిన్ని అక్రమ వ్యవహారాలు సాగిస్తారా లేక చేసిన తప్పులను సరిదిద్దుకుంటారా అన్న అంశం ఇంజనీరింగ్ అధికారులలో, కాంట్రాక్టర్లలో చర్చనీయాంశంగా మారింది.



JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR
COLLEGE OF ENGINEERING (AUTONOMOUS) ANANTHAPURAMU- 515002(A.P.) INDIA.

Dr. K. Kalyani Radha
M. Tech., Ph.D.
HEAD & Associate Professor
Mechanical Engineering Department

Cell: +91 9440517729
Off: +91 7382720311
Email: radha.mech@jntua.ac.in
hod.me.cea@jntua.ac.in

Date: 21-05-2025

CERTIFICATE OF QC TEST REPORT

This is to certify that Push carts and Wheel barrows to the P.H Workers for Sanitation maintenance in Anantapuram Municipal Corporation is tested on 20th May 2025 at on' site Anantapur Municipal Corporation, Ananthapuramu . This test is carried out in the presence of Dr K Kalyani Radha, Head of the Mechanical Engineering Department and Dr. B Omprakash, Assistant Professor.

Push carts(115) and Wheel barrows(112) to the Ananthapuramu Municipal Corporation are in good condition and They are used for Municipal Corporation related works. The specifications of the Push carts and Wheel barrows are as follows:

Sl.No	Discretion of work	L	B	D	Quantity	Remark
1	Supply and Delivery of Wheel barrows with following Specification 47" box size length, 32" height front 14" height back 9" width 20 frame made with. 11/4" MS round pipe 18 gage side support with 1" "1 angle, legs made with round pipe 20 gauge GP Sheet box another bos made with aluminum 12"x2" Tyers and Tube Wheel with double ballbearings and Painting with Green paint etc. Complete					All Specifications As per Work Order i.e., Push (115) carts and Wheel barrows(112)
	1	x	1	112	112	
2	Supply and delivery of Pushcarts for better sanitation in the town with the 2 following technical aspects include cost and convenience of all materials, labour charges, transportation etc.					
	Overall Sinc		120 Mx0.90Mx0.45 M (to carry 4 Nos. 60 Litres HDPE Bins)			
	Iron Box Frame Size		90 cm x 40 cm x 40 cm for Bin placement			
	Bottom Supporting Angulars		25mm x 25mm x 3mm			
	Bottom and four sides		with 20 Gauge GI sheet			
	Wheels Front side		of detachable disc type Heavy duty solid Rubber wheels of size 30 cms x 8.75 cm dia with double ball bearings			
	Heavy duty movable Bracket		1 No			
	Axle		25 mm dia rod having round pipe handle with provision for 2 Nos. Guney bags hangings			
	Painting		With one cost red oxide and two coats enamel Paint			
	Weight		Approx: 50 Kgs			
	Others		Lettering/ stickering /numbering to done			
			1 x 1	115		

The above Push carts (115) and Wheel barrows(112) to the Ananthapuramu Municipal Corporation are in good condition and it may be used for related works.

Dr B OM PRAKASH (Assistant Professor)

HEAD
HEAD
Department of Mechanical Engineering,
College of Engineering,

జెఎన్‌టియు క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్

11న చలో మంగళగిరి

కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, బాలరంగయ్య

ప్రజాశక్తి-ఉరవకొండ

పోస్టర్లను విడుదల చేస్తున్న కౌలు రైతుసంఘం నాయకులు

కౌలు రైతుల సమస్యల సాధన కోసం ఈనెల 11న తలపెట్టిన చలో మంగళగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, బాలరంగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఉరవకొండలోని గవిమఠం ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70 శాతం మంది కౌలు రైతులే వ్యవసాయాన్ని సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూయజమాని సంతకం పెడితేనే కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇస్తామని నిబంధన పెట్టడంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. భూ యజమాని సంతకం తొలగించి గ్రామ సభల ద్వారా కవులు రైతులను గుర్తించి అర్హులైన వారందరికీ సిసిఆర్‌సికార్డులు ఇవ్వాలన్నారు. కౌలు రైతులు సాగుదారుల పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలన్నారు. ప్రతిపక్షంలో కౌలు రైతుల సంక్షేమానికి కషి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సర కాలమైన కౌలు రైతుల గురించి పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కౌలు రైతులు సాగుచేసిన ధాన్యం మిర్చి పొగాకు కందులు మినుములు తదితర పంటలు ధరలు పూర్తిగా పడిపోవడంతో తీవ్రంగా నష్టపోవడమే కాకుండా వ్యవసాయం కోసం చేసిన అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న జరిగే నిరసన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, వెంకటేశుల, నాయకులు సుంకన్న, రామ్మూర్తి, ఆంజనేయులు, విజయ్, రెహమాన్, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

డిఎంహెచ్ఒ ఇబి దేవి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

కార్యక్రమంలో మాట్లాడుతున్న అతిథులు

యోగా, ధ్యానం వల్ల జ్ఞాపకశక్తితోపాటు పని సామర్థ్యం పెరుగుతుందని డిఎంహెచ్ఒ డాక్టర్ ఇబి దేవి సూచించారు. యోగేంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం అనంతపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆఫీస్ వద్ద మున్సిపల్ సిబ్బందితో వివేకానంద ఆర్ట్స్ కాలేజ్ యోగా సెంటర్ గురువు వై.ఆంజనేయులు యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ యోగాసనాలు వేయడం వల్ల మానసికంగా, సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు చైతన్యం తీసుకురావాలన్నారు. కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ సమాజంలో వ్యాపారులు, ఉద్యోగులు, కూలీలు, విద్యార్థులు మానసికంగా ఒత్తిళ్లకు గురవుతుంటారన్నారు. వీరందరూ రోజూ ఓ అర్ధగంట సమయం తీసుకుని యోగా చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, ఆయూష్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ భాస్కర్, డిఐపిఆర్ఒ పి గురుస్వామి శెట్టి, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆధార్, అపార్ ఐడి తప్పనిసరి

డిజిటల్ ఇండియా కార్పొరేషన్ కోఆర్డినేటర్ రవిపాడ్య

ప్రజాశక్తి-అనంతపురం

అవగాహన కల్పిస్తున్న వక్తలు

ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో అపార్ ఐడి కూడా అంతే ముఖ్యమని డిజిటల్ ఇండియా కార్పొరేషన్ కోఆర్డినేటర్ రవి పాడ్య, నోడల్ ఆఫీసర్ నాడ్ సూచించారు. శుక్రవారం జెఎన్‌టియు విశ్వవిద్యాలయంలో అపార్ (అప్పార్) ఐడి రూపకల్పనపై ఎపి ఉన్నత విద్యా మండలి, యుజిసి సహకారంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెఎన్‌టియు పరిధిలోని విద్యార్థులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డుతో అపార్ ఐడి కూడా క్రియేట్ చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్టిఫికెట్, మార్కుల జాబితాను భద్ర పరుచుకునేందుకు అపార్ ఐడి ఉపయోగపడుతుందన్నారు. ఇందులో ఎల్‌కెజి నుంచి పిజి, పిహెచ్‌డి వరకూ ప్రతి విద్యార్థికీ సంబంధించిన సర్టిఫికెట్లు, స్టడీ, ట్రాన్స్‌ఫర్, మైగ్రేషన్, ప్రొవిజినల్ సర్టిఫికెట్లను భద్ర పరుచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఉన్నత విద్యామండలి అకడమిక్ ఆఫీసర్ జిడి రాజేందర్, పరీక్షలు విభాగం డైరెక్టర్ నాగప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ సిఇ ఎపి శివకుమార్, అడిషనల్ కంట్రోలర్స్ అంకారావు మొగిలి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

కమిషనర్‌తో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం నూతన కమిటీ నాయకులు శుక్రవారం స్థానిక ఛాంబర్‌లో కమిషనర్ బాలస్వామిని కలిశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను వివరించారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ ఈనెల 10వ తేదీ సాయంత్రం, మున్సిపల్ యూనియన్ సిఐటియు, నాయకులతో, జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి, కార్మికుల సమస్యలు, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సిఐటియు నగర అధ్యక్షులు వెంకట్ నారాయణ, నూతన అధ్యక్ష, కార్యదర్శులు, టి.గోపాల్, సాకే తిరుమలేష్, కోశాధికారి, లక్ష్మీనరసమ్మ, ఆఫీస్ బేరర్స్ నారాయణ, బండారి ఎర్రిస్వామి, బంగ్లా రాఘవ, కోనప్ప, పెన్నోబులేసు, తదితరులు ఉన్నారు.

అత్యాచార ఘటనపై విచారణకు డిమాండ్

అనంతపురం : 9వ తరగతి చదువుతున్న దళిత బాలిక గర్భిణీ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలికతోపాటు వారి కుటుంబ సభ్యుల ఆచూకీ కనిపెట్టాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు గాడి తప్పాయని చెప్పడానికి ఇదొక ఉదాహరణ అన్నారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, నాయకులు పూల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:: RAYADURG
O.S. No: 310/2022

Between:
Varalakshmi Inture ...Plaintiff
&
K.K.Hanumantha Rao & others ...Defendants

NOTICE

To,
1) Kotha Kamma Hanumantha Rao, S/o. Late K.Pedda Govindappa, Residing at Shanthi Nilaya Apartment, E-65 & E-66, Madhura Nagar Main Road, Opp. Madhura Nagar D-Block Park, Hyderabad City, Telangana.
2) Kotha Kamma Narayana, S/o. Late Kotha Kamma Thimmappa, R/o. Unthakal Village & Post, Bommanahal Mandal, Ananthapuramu Dist.,
3) Kotha Kamma Muthu, S/o. Kotha Kamma Narayana, R/o. Unthakal Village & Post, Bommanahal Mandal, Ananthapuramu Dist.,

Please take notice that the above named plaintiff had filed the above suit against you for partition and separate possession of her share in the suit schedule properties and the same is posted to 27.06.2025 for your appearance. So you are hereby directed to appear before the above Court at 10-30 A.M. on 27.06.2025 either in person or through the Counsel without fail, with all documentary evidence on which you propose to defend the matter. If you fails to appear on that day you will be set ex parte and the matter will be determined ex parte.

By Order of Court
SRI C.NAGARAJU
Smt. B.MAMATHA,
Advocates, Rayadurg.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE::RAYADURG
O.S. No: 194/2022

Between:
G. Manjunatha Reddy ...Plaintiff
&
G.Vijay Babu ...Defendant

NOTICE

To,
G. Vijay Babu, S/o. G. Sanjeevappa, D. No.1-3-387, Palabhavi Street, Rayadurg town, Ananthapuramu Dist.,

Please take notice that the above named plaintiff had filed the above suit against you for recovery of money and the same is posted to 01.07.2025 for your appearance. So you are hereb directed to appear before the above Court at 10-30 A.M. on 01.07.2025 either in person or throug the Counsel without fail, with all documentary evidence on which you propose to defend in the above matter. If you fails to appear on that day you will be set ex parte and the matter will be determined ex parte.

By Order of Court
SRI C.NAGARAJU
Smt. B.MAMATHA,
Advocates, Rayadurg.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:: RAYADURG
O.S. No: 153/2024

Between:
K. Ramakrishna Reddy ...Plaintiff
&
B. Purushotham Reddy & others ...Defendants

NOTICE TO DEFENDANT No.5- B.ARUNA

To,
D5: Basappagari Aruna, W/o. Late B.Neelakanteswara Reddy, R/o. Church Area, Rayadurg town, Ananthapuramu Dist.,

Please take notice that the above named plaintiff had filed the above suit against you & other defendants for permanent injunction restraining you from interfering into his peaceful possession and enjoyment of the suit schedule property and the same is posted to 02.07.2025 for your appearance. So you are hereby directed to appear before the above Court at 10-30 A.M. on 02.07.2025 either in person or through the Counsel without fail, with all documentary evidence on which you propose to defend in the above matter. If you fails to appear on that day you will be set ex parte and the matter will be determined ex parte.

By Order of Court
SRI C.NAGARAJU
Smt. B.MAMATHA,
Advocates, Rayadurg.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:: RAYADURG
O.S. No: 194/2023

Between:
M.Nirmalamma ...Plaintiff
&
M.Raghu ...Defendant

NOTICE

To,
M. Raghu, S/o. M.Gurushanthaiah, R/o. White Field, Bangalore City & Dist., Kamataka.

Please take notice that the above named plaintiff had filed the above suit against you for partition and separate possession of her half share in the suit schedule mentioned property and the same is posted to 01.07.2025 for your appearance. So you are hereby directed to appear before the above Court at 10-30 A.M. on 01.07.2025 either in person or through the Counsel without fail, with all documentary evidence on which you propose to defend the matter. If you fails to appear on that day you will be set ex parte and the matter will be determined ex parte

By Order of Court
SRI C.NAGARAJU
Smt. B.MAMATHA,
Advocates, Rayadurg.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S. No:191/2024

Between:
Jambalapati Adi Narayana ...Plaintiff
And
B.Srinivasulu ...Defendant

Notice to The Defendant

To,
B.Srinivasulu S/o Late B.Venkataramana, business. D.No. 19-2-172. Rani Nagar, Old Town, Aanthapuramu City.

పై నెంబరు కేసులో Defendant అయిన మీ హాజరు నిమిత్తము 02-07-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
Bandaru Viswanath, Advocate,
Ananthapuram. Cell: 9441012298.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S. No:828/2023

Between:
Uco Bank Rep by its Branch Manager, Raju Road, Ananthapuramu. ...Plaintiff
And
T.M. Siva Kumar ...Defendant

Notice to The Defendant

To,
T.M. Siva Kumar S/o T.M. Mahadevaiah, Residing at D. No. 13-65, DCMS Road, Ananthapuramu - 515001.

పై నెంబరు కేసులో Defendant అయిన మీ హాజరు నిమిత్తము 07-07-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
T.Rajaram, Advocate,
Ananthapuram. Cell: 94402 86323.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S. No:1563/2022

Between:
State Bank of India, RASMECCC, Anantapuramu. ...Plaintiff
And
1.MS Agencies & Ladies Corner, Anantapur By its proprietor: S.Riyajulla
2. J.Amareswara Rao ...Defendants

Notice to The Defendant No:1&2

D1:MS Agencies & Ladies Corner, Anantapur by its prop: S.Riyajulla S/o S.Anwar Basha,, D.No:12/4/303, Obuladeva Nagar, Anantapuramu,.
D2:J.Amareswara Rao S/o Eswar Rao, Business, D.No:6-1-670, Kovur Nagar, Anantapuramu

పై నెంబరు కేసులో Defendants అయిన మీ హాజరు నిమిత్తము 26-06-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
A.Suresh Kumar, Advocate,
Ananthapuram. Cell: 9440204098.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S. No:517/2023

Between:
State Bank of India, In Touch Branch, Anantapuramu ...Plaintiff
And
Veerabomma Nagathrilok ...Defendant

Notice to The Defendant

To,
Veerabomma Nagathrilok father's name not known, Business, D.No:19-3-471-A, Bhavani Nagar, Old Town, Anantapuramu City.

పై నెంబరు కేసులో Defendant అయిన మీ హాజరు నిమిత్తము 26-06-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
A.Suresh Kumar, Advocate,
Ananthapuram. Cell:9440204098.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) ANANTHAPURAMU
O.S. No:723/2024

Between:
V. Sreenivasulu ...Plaintiff
And
Muntimadugu Suresh Kumar ...Defendant

Notice to The Defendant

To,
Muntimadugu Suresh Kumar S/o late M. Gopal, R/o D.No.N2/15H, Shilpa Lepakshi Nagar, Kadiri Road, Anantapuramu City.

పై నెంబరు కేసులో 2వ Defendant అయిన మీ హాజరు నిమిత్తము16-07-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
RAGHAVENDRA ALURU, Advocate,
Ananthapuram. Cell:9440181500.

సామాన్యులకు చేరువుగా కంప్యూటర్ పరిజ్ఞానం

'టిక్ట్' కంప్యూటర్ శిక్షణా కేంద్రం డైరెక్టర్ శోభన్‌బాబు

ప్రజాశక్తి-అనంతపురం

సామాన్యులకు అతి తక్కువ ఫీజులతో కంప్యూటర్ విద్యను చేరువ చేయడానికి 'టిక్ట్' శిక్షణా కేంద్రం పని చేస్తోందని కేంద్రం డైరెక్టర్ శోభన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ 30ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో అనంతపురం నగరం నడిబొడ్డున రఘువీరా టవర్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ అనంతపురం మెయిన్ వారితో వేలాదిమంది యువతీ యువకులు, మహిళలు ఉద్యోగులు ప్రభుత్వ ప్రభుత్వ, ఇతర సంస్థల ఉద్యోగులు కింది స్థాయి సిబ్బందికి తక్కువ ఖర్చులో అన్నిరకాల కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా కంప్యూటర్ బేసిక్స్, ఎమ్మెస్ ఆఫీస్, సి లాంగ్వేజ్, సి ప్లస్ ప్లస్, జావా, పైతాన్, ట్యాలీ ప్రైమ్‌టాలీ ఇయర్ పి, ఒరాఖిల్, ఫోటోషాప్, వెబ్ డిజైనింగ్ ప్రాజెక్ట్స్ వంటి కోర్సులతోపాటుగా స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్ ప్రజెంటేషన్ స్కిల్స్ పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ లైఫ్ స్కిల్స్ ఇంటర్వ్యూ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకు నిష్ణాతులైన సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. మూడు వసంతాలుగా తమసేవలను గుర్తించి ఉమ్మడి అనంతపురం ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానం సామాన్యులకు అందించాలని ధృడ సంకల్పంతో కృషి చేస్తున్నామన్నారు. వేసవి సెలవులతోపాటు నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ వద్ద శిక్షణ తీసుకున్న వేలాదిమంది పలు రకాల ఉపాధి రంగాల్లో స్థిరపడ్డారని చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్.. 76808 70095, 8985229888 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

టిక్ట్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం, శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

ముస్లిములకు బక్రీద్ శుభాకాంక్షలు

అనంతపురం కలెక్టరేట్ : నియోజకవర్గంలోని ముస్లిములకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు.క్రీద్ పర్వదినం త్యాగం, సంపూర్ణ భక్తి, పేదల పట్ల కరుణను చాటుతుందన్నారు. త్యాగాలకు ప్రతీకైన బక్రీద్ ను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఇవ్వాలి

నార్పల : పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలని మండల విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుల పాఠశాలలో మండల పరిధిలోని పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెనూ ప్రకారం అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యవంతమైన భోజనం అందించాలని సూచించారు.

13న వికలాంగులకు గుర్తింపు శిబిరం

పుట్లూరు : మండలంలోని వికలాంగులకు ఈనెల 13న బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ స్కూల్ దగ్గర పెద్దమ్మ గుడి వద్ద పరీక్షలు నిర్వహించి అవసరమైన యంత్రాలను అందించనున్నట్లు ఎంపిడిఒ అలివేలమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ వికలాంగుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

త్రివిధ దళాల నిధికి విరాళం

అనంతపురం కార్పొరేషన్ : ఆపరేషన్ సిందూర్ విజయ స్ఫూర్తితో భారత ఆర్మీ త్రివిధ దళాల పతాకనిధికి అనంతపురం హరిశ్చంద్ర ఘాట్ అధ్యక్షులు తిరువీధుల జగదీష్, ట్రెజరర్ డి.సాయినాథ్‌గుప్త రూ.1,0116 విరాళాన్ని అందించారు. ఈమేరకు శుక్రవారం కోవూరు నగర్‌లో ఉన్న జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో అధికారి పి. తిమ్మప్పకు ఇందుకు సంబంధించిన చెక్కును అందించారు.

చౌక దుకాణం తనిఖీ

శింగనమల : మండల కేంద్రంలోని 31వ చౌక దుకాణాన్ని సిఎస్‌డిటి చంద్రకళ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఎస్‌డిటి మాట్లాడుతూ ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకూ రేషన్ పంపిణీ చేయాలన్నారు. అలాగే వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి సరుకులు అందించాలన్నారు. నిబంధనలను ఎవరు అతిక్రమించినా చర్యలు తీప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో తాతయ్య, డీలర్లు మసూద్‌వలి, కాయగూరల సత్తి, మల్లికార్జున పాల్గొన్నారు.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S. No:1678/2023

Between:
M.Anasuyamma ...Plaintiff
And
M.Narayana Swamy and Others ...Defendants

Notice to The Defendant No:9,10,11,15,16,17,18,19,20,21&22

D9: M. Saraswathi W/o late M. Narayana Swamy
D10: M. Phani Kumar S/o late M. Narayana Swamy, aged 20 years,
D11: M. Geetha D/o late M. Narayana Swamy, aged 18 years, Hindu,
All are Residents of Pamural village and post, Anantapuramu Mandal, Anantapuramu District.
D15: P.Ramesh S/o Venugopal, Resident of D.No.13/2/408-A, Sreenivasa Nagar, Anantapuramu.
D16: P.Devi Prasad S/o P. Venugopal, Resident of D.No.18-775, S.B.I.Colony, Guntakal Town, Anantapuramu District.
D17: A. Sreevani W/o Gangadhar,, Resident of D.NO.1/46, Pamidi village and post, Pamidi Mandal, Anantapur Dist.
D18:Sayyed Hidayath S/o Sayad Mutthum Sab, Resident of D.No.1/65, Kuruba Veedhi, Chennekothapalli village and mandal, Sathya Sai District.
D19:Shaik Baba S/o late Shaik Alla Bakash,,D.No.1/2, Rajiv Colony, Anantapuramu Rural Mandal.
D20: Uppu Shahina W/o U.Sadhak Vali, Resident of D.No.2/144, Kota Street, Bukkapattanam village and Mandal, Anantapuramu District.
D21: C. Jayamma W/o C. Suryanarayana, Resident of D.No.6/6/, Priyanka Nagar, Rajeev Colony Panchayath area, Anantapuramu Rural Mandal and District.
D22: P. Rahamthulla S/o P. Mohammad Sab, Resident of D.No.17/403, Neeruganti Street, Anantapuramu Town and District

పై నెంబరు కేసులో Defendants అయిన మీ హాజరు నిమిత్తము 17-07-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
RAGHAVENDRA ALURU, Advocate,
Ananthapuram. Cell: 9440181500.

సులభతరంగా రేషన్ పంపిణీ

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-యల్లనూరు/పుట్లూరు

వృద్ధుడికి రేషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

ప్రజలు ఎప్పుడైనా దుకాణాల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు తీసుకోవచ్చని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. శుక్రవారం యల్లనూరు, పుట్లూరు మండలాల్లోని ప్రభుత్వ చౌకధాన్య పరిధిలో ఉన్న వికలాంగులకు వారి ఇళ్ల వద్దకే ఎమ్మెల్యే శ్రావణి శ్రీ వెళ్లి రేషన్ సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రేషన్ కావాలంటే పనులు మానుకుని తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అంతేగాకుండా ఎండియు వాహనాలు ఎక్కడో ఊరికి దూరంగా నిలబెడితే అక్కడికి వెళ్లి బియ్యం తీసుకోవాల్సిన ఉండేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తర్వాత ఎండియు వాహనాల ద్వారా రేషన్ ఇచ్చే విధానాన్ని రద్దు చేసి ప్రతినెలా 1 నుంచి 15వతేదీ వరకూ దుకాణాల్లోనే నిత్యం రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నడవలేని, బియ్యం బరువు మోయలేని వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే డీలర్ వెళ్లి రేషన్ అందజేస్తారన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (జూనియర్ కళాశాల) రెసిడెన్షియల్ కళాశాలలో అదనపు భవనా నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎపిఎస్ఎస్ నిధు కింద రూ.1.60 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు : ఎంపిపి

ఆత్మకూరు : రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఎంపిపి సుబ్బర హేమలత విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితవర్గానికి చెందిన బాలికపై ఆర్నెల్లుగా 14 మంది దుర్మార్గులు మూకుమ్మడిగా అత్యాచారానికి పాల్పడి నీచానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో సైతం అరాచకాలు పెరిగిపోయాయన్నారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీ ఏడుగుర్రాలపల్లిలో దళితకులానికి చెందిన కుటుంబంలో తండ్రిని కోల్పోయి మతిస్థిమితం కోల్పోయిన తల్లితో అనాథగా ఉంటూ స్కూల్‌కి వెళ్లే మైనర్ బాలికను ఆరునెలలుగా 14 మంది టిడిపికి చెందిన వారు వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేస్తూ అత్యాచారానికి పాల్పడిన ఘటన చాలా దుర్మార్గపు చర్య అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే కూడా మహిళ అయినా.. ఆమె సొంత గ్రామం వెంకటాపురానికి కూతవేటు దూరంలోనే ఇంత దారుణం చోటుచేసుకోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. నిందితులను కఠినంగా శిక్షించి బాధిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచు ఎగ్గిడి వరలక్ష్మి, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కురుబ పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డిఇఒను కలిసిన అపుస్మా నాయకులు

అనంతపురం : జిల్లా ప్రయివేట్ ఆన్ ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మా) నాయకులు డిఇఒను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా గత మూడేళ్లకు (2023-2025) 12.1.సికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పాఠశాలల యాజమాన్యాలకు అందలేదన్నారు. ఈనేపథ్యంలో ఈ సంవత్సరం అడ్మిషన్లు చేయండి అంటూ విద్యాశాఖ వారు తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ఫీజుతో అన్ని సౌకర్యాలు కల్పించాలంటే యాజమాన్యాలకు ఇబ్బందిగా ఉందన్నారు. కావున తమ బాధను అర్థం చేసుకుని రావాల్సిన బకాయిలను విడుదల చేయించాలని కోరారు. డిఇఒను కలిసిన వారిలో అపుస్మా జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారెడ్డి, కార్యదర్శి ఎస్.రవిశంకర్ ప్రసాద్, ట్రెజరర్ వి.శ్రీనాథ్, కె.సూర్యనారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులు నాయుడు, గాజుల చంద్ర, సుగునాకర్, సాయి, లక్ష్మన్న, రవీంద్రనాథ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పవన్, తదితరులుపాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం పఠన సామగ్రి అందించారు. టస్టు సభ్యులు భాగ్యలక్ష్మి, హరికుమార్ కుమారుడు కృష్ణ షిరిడి పదవ తరగతిలో 593 మార్కులు సాధించిన సందర్భంగా పఠన సామగ్రికి సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుశీల, సురేష్‌కుమార్, జయ లక్ష్మి నరసింహరాజు, పావని, భవ్య శ్రీ, యషికా సాయి, లిఖిత్ కృష్ణ పాల్గొన్నారు.

తల్లి ఆచూకీ కోసం కుమారుడు ఫిర్యాదు

కళ్యాణదుర్గం టౌన్ : తల్లి సరస్వతి కనిపించడం లేదని ఆమె కుమారుడు అమన్‌వర్మ శుక్రవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సరస్వతి 5వ తేదీ గురువారం ఉదయం ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

విత్తనకాయల కోసం నమోదు చేసుకోండి

యాడికి : మండల వ్యాప్తంగా ఉన్న రైతు సేవాకేంద్రాల్లో ప్రభుత్వం సబ్సిడీపై అందించే విత్తన వేరుశనగ కాయల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహబూబ్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు రిజిస్ట్రేషన్ కోసం వచ్చేటప్పుడు ఫోన్, ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు.

హెడ్‌పోస్టాఫీస్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత

ప్రజాశక్తి కథనానికి స్పందన

అనంతపురం సిటీ : నగరంలోని టవర్‌క్లాక్ సమీపంలో ఉన్న హెడ్ పోస్టాఫీస్‌లో అపరిశుభ్రత-కుక్కల స్వైర విహారం'పై ప్రజాశక్తి పత్రికలో మే 7న 'నిర్లక్ష్యం నీడన తపాలా కార్యాలయం' కథనం వెలువడిన విషయం తెలిసిందే. ఇందుకు స్పందించిన ఉన్నతాధికారులు ప్రజలు కూర్చోవడానికి వీలుగా కుర్చీలను ఏర్పాటు చేయడంతో పాటు కార్యాలయంలో పరిశుభ్రంగా ఉంచారు.

ప్లాస్టిక్ ప్లేట్లను వాడినందుకు రెవెన్యూ సిబ్బందికి జరిమానా

అనంతపురం కార్పొరేషన్ : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లను వాడినందుకు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని రెవెన్యూ సిబ్బందికి కమిషనర్ బాలస్వామి శుక్రవారం రూ.20వేల జరిమానా విధించారు. ఈమేరకు చలానా రాసి అందజేశారు. నగరపాలక సంస్థ సిబ్బంది ఉదయం 6 నుంచి 7 గంటల వరకూ యోగా చేసిన తర్వాత అల్పాహారం సమయంలో అరిటాకులు, విస్తరాకులకు బదులుగా పేపర్ విస్తరాకులపైన పలుచటి ప్లాస్టిక్ పేపర్‌ను వినియోగించారు. నిషేధిత ప్లాస్టిక్ ప్లేట్లను వాడినందుకు రెవెన్యూ సెక్షన్ సిబ్బందికి రూ.20,000 జరిమానా విధించారు. అలాగే అల్పాహార పంపిణీ చేసిన శ్రీనివాస క్యాటరింగ్ నిర్వాహకులకు రూ.2,500 జరిమాన విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, సూపరింటెండింగ్ ఇంజినీర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగ విషయంలో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. ప్లాస్టిక్ వినియోగం మున్సిపల్ కార్యాలయం లేదా ఏ ఇతర శాఖ వారు చేసినా జరిమానాలు ఉంటాయని తెలిపారు.

త్యాగానికి ప్రతీక.. బక్రీద్

అనంతపురం : పేదల పట్ల జాలి, దయతోపాటు త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లిములకు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పర్వదినం రోజు ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలన్నారు.

వేరుశనగ విత్తన పంపిణీ

కళ్యాణదుర్గం రూరల్ : కంబదూరు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ గోడౌన్‌లో శుక్రవారం రాయితీ విత్తన వేరుశెనగ కాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జాపర్, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల పరిధిలోని సిద్ధిరాచర్ల గ్రామపంచాయతీ రైతు సేవ కేంద్రంలో శుక్రవారం రైతులకు సబ్సిడీ వేరుశనగ కాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సాకే రామాంజనేయులు, ఎంపిఇఒ జయలక్ష్మి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మహేష్‌నాయుడు, వార్డు సభ్యులు ఉమాపతి, రైతులు కృష్ణయ్య, వెంకటేష్, శంకర, లాలెప్ప, దామోదర, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కళ్యాణదుర్గం రూరల్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త శ్రీహరి కుటుంబ సభ్యులకు వైసిపి నాయకులు మాదినేని ఉమామహేశ్వరనాయుడు శుక్రవారం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ముందుగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సర్పంచు బాబు, నరసింహులు, వీరేష్, పోలార్పు నరేష్, రామకృష్ణ, గంగప్ప, రామకృష్ణ, మొద్దులు ఈరన్న, వేలూరు అనిల్, తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ బ్యాగులు స్వాధీనం

రాయదుర్గం : రాయదుర్గం పట్టణమును ప్లాస్టిక్ రహిత దుర్గముగా తీర్చు దిద్దుటలో భాగముగా గత రెండు నెలల నుండి అవగాహన కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని వినాయక సర్కిల్‌లో ఉన్న కిరాణా దుకాణాలు, బేకరీలు, తోపుడుబండ్లు, మున్సిపల్ మార్కెట్‌లో ఉన్న అంగళ్లలో అధికారులు దాడులు చేసి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ దివార్‌రెడ్డి మాట్లాడుతూ తనిఖీల్లో 82కిలోల ప్లాస్టిక్ కవర్లు, క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ సహకరించి రాయదుర్గాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవీంద్రయాదవ్, సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ నాగేంద్రబాబుకు సత్కారం


జవాన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి : పట్టణానికి చెందిన ఆర్మీ జవాన్ నాగేంద్రబాబును జై గౌడ్ అధ్యక్షులు లక్ష్మణగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆర్మీ జవాన్ నాగేంద్రబాబు ఆపరేషన్ సిందూర్‌లో పాలుపంచుకుని యుద్ధం అనంతరం తొలిసారిగా స్వగ్రామానికి వచ్చారు. దీంతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ గౌడ్ మాట్లాడుతూ దేశంలోనే ప్రజలు సురక్షితంగా ఉన్నారంటే ఆర్మీ జవానుల సేవలతో అన్నారు. రాత్రి పగళ్ళు నిద్ర హారాలు మాని ప్రాణాలను పణంగా పెట్టి దేశ రక్షణకై పోరాడుతున్న ఆర్మీ జవాన్లకు ప్రతిఒక్కరూ సెల్యూట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జైగౌడ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్కాలర్‌షిప్‌కు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

యాడికి : మండలంలోని మోడల్ స్కూల్‌లో చదువుతున్న 8వ తరగతి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మారుతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల క్రితం స్కూల్లో చదువుతున్న వి.లక్ష్మీపతి 95, మహబూబ్‌షాహిద్ 91 మార్కులు సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి సంవత్సరానికి రూ.12వేలు వస్తుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ప్రెసిడెంట్‌గా దాదాపీర్

కళ్యాణదుర్గం రూరల్ : కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎ బ్లాక్ ప్రెసిడెంట్‌గా కొలిమి దాదాపీర్ నియమితులయ్యారు. అలాగే నియోజకవర్గ సెక్రటరీగా ఫక్రుద్దీన్‌సాబ్, జనరల్ సెక్రటరీగా గఫూర్‌సాబ్‌ను నియమించారు. ఈసందర్భంగా మాజీమంత్రి రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా జన్నే రాజన్న

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జెన్నే రాజన్న నియోజకవర్గ ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

బెలుగుప్ప తహశీల్దార్‌గా బి.అనిల్‌కుమార్

బెలుగుప్ప : మండల కేంద్రంలోని కార్యాలయంలో నూతన తహశీల్దార్‌గా బి.అనిల్‌కుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న సి.షర్మిల కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయానికి బదిలీ కావడంతో అనిల్‌కుమార్ వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయన ఘన స్వాగతం పలికారు.

నేరాలు ఘోరాలు

రస్తా విషయంలో ఇరువర్గాల దాడి

యల్లనూరు : మండలంలోని మల్లాగుండ్ల పంచాయతీ లింగారెడ్డిపల్లి గ్రామంలో వారాది, నారాయణస్వామి వర్గాల మధ్య శుక్రవారం ఘర్షణ చోటు చేసుకుంది. ఈ దాడిలో నారాయణస్వామితోపాటు మరో నలుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. లింగారెడ్డిపల్లికి చెందిన నారాయణస్వామి మల్లాగుండ్ల రెవెన్యూలో భూమి ఉంది. ఈ పొలానికి వెళ్లే రహదారి విషయంలో మల్లాగుండ్లకు చెందిన వారాది, నారాయణస్వామితో గొడవపడ్డారు. గొడవ కాస్త పెద్దదై నారాయణస్వామి అన్నదమ్ములపై వారాది మరో ఏడుగురు కలిసి కట్టెలతో దాడి చేశారు. ఈ దాడిలో రామాంజనేయులు, నారాయణస్వామి రాజమల్లు, ఓబులేసుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే కుటుంబ సభ్యులు తాడపత్రి ఆసుపత్రికి తీసుకెళ్లారు. నారాయణ స్వామి ఫిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

గడ్డివాములు దగ్ధం

పుట్లూరు : మండల పరిధిలోని కోమటికుంట్ల గ్రామానికి చెందిన కుమ్మెత జనార్ధన్‌రెడ్డికి సంబంధించిన రెండు గడ్డివాములను ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో దగ్ధమయ్యాయి. దీంతో సుమారు రూ.లక్ష వరకూ నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకట నరసింహ, పోలీస్ సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు.